# బీఆర్ఎస్‌తో అభివృద్ధి

## ఎమ్మెల్యే మదన్ రెడ్డి, నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి

వెల్దుర్తి, నవంబర్ 18: ఎన్నో ఆశలతో ఏర్పడిన తెలంగాణలో అన్ని వర్గాల అభివృద్ధికి బీఆర్ఎస్ అండగా ఉందని నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం వెల్దుర్తి మండల పరిధిలోని ఆరెగూడెం, ఉప్పు లింగాపూర్, తండా, ఏదులపల్లి, రామాయిపల్లి, బండపోసాన్‌పల్లి, శెట్‌పల్లి, బస్వాపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో వారు మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.



బండపోసాన్‌పల్లిలో మాట్లాడుతున్న నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డి



రామాయిపల్లిలో ప్రచారంలో పాల్గొన్న మహిళలు.

### భారీగా తరలివచ్చిన జనం

గ్రామాల్లో ప్రచారానికి వచ్చిన సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డిలకు బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు భారీగా తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. జై తెలంగాణ.. జై కేసీఆర్... కారు గుర్తుకే మన ఓటు అంటూ నినాదాలు చేస్తూ స్వాగతం పలికారు. రామాయిపల్లిలో కళాకారుల ఆటపాటలకు స్థానిక మహిళలు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, జడ్పీటీసీ రమేశ్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి, ఆత్మక మిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, నాయకులు సింగాయిపల్లి గోపి, మోహన్‌రెడ్డి, నర్సింహులు, గోపాల్‌రెడ్డి, సునందరెడ్డి, మైసయ్య, ఖాజా, ఆంజనేయులు, క్రిష్ణాగౌడ్, శ్రీధర్‌గుప్తా, శ్రీనివాస్‌రెడ్డి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

# ఓటుతోనే బుద్ధి చెప్పాలి

## కొత్త ప్రభాకర్‌రెడ్డి తనయుడు పృథ్వీకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్

చేగుంట, నవంబర్ 18 : జూట మాటలతో గద్దెనెక్కిన అభివృద్ధి చేయని ఎమ్మెల్యేకు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని, రైతులకు ఉచితంగా 24 గంటల కరెంటు ఇస్తుంటే, కాంగ్రెసోళ్లు మూడు గంటలు కరెంట్ ఇస్తారంట మనకు సరి పోతుందా... అభివృద్ధి చేసే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, సీఎం కేసీఆర్‌ను మూడో సారి గెలిపించుకోవాలని బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి తనయుడు పృథ్వీకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్ హుస్సేన్ అన్నారు. నార్సింగి మండల పరిధిలోని నర్సంపల్లి, పెద్ద తండా, వల్లూర్, భీంరావ్‌పల్లి, వల్లభాపూర్, నార్సింగిలో శనివారం కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా శనివారం ప్రచారం నిర్వహించారు. ప్రచారాన్ని వచ్చిన పృథ్వీకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్ హుస్సేన్‌లకు గ్రామంలోని మహిళలు మంగళహారతులు, బోనాలు, బతుకమ్మలతో డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. గిరిజన మహిళలు నృత్యాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చిందం సబితారవీందర్, జడ్పీటీసీ బాణపురం కృష్ణారెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు సుజాత, వైస్ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మైలరాం బాబు, నాయిని రాజ్‌గోపాల్, ఆకుల మ లేశంగౌడ్, ఆంజనేయులు, సర్పంచ్‌లు ఆనందాస్ మహేశ్వరి నరేశ్, కాపు ఎల్లమ్మ, ఛత్రీయనాయక్, బిక్యానాయక్, గీతా, బొమ్మగారి సత్యం, కాపు దాసు, శ్రీపతిరావు, నర్సింహాచారి, మాజీ సర్పంచ్‌లు అంబరీషా, నీలకంఠం, నర్సింహులు, భాషా, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో ప్రభాకర్‌రెడ్డి తనయుడు పృథ్వీకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్

# సీఎం కేసీఆర్‌కు అఖండ మెజార్టీ తేవాలె

## జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలతా శేఖర్‌గౌడ్

మనోహరాబాద్, నవంబర్ 18 : అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, పల్లెలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దిన సీఎం కేసీఆర్‌ను గజ్వేల్ నియోజకవర్గం నుంచి అఖండ మెజార్టీతో గెలిపించాలని జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలతాశేఖర్‌గౌడ్, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ పన్యాల భూపతిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాజీ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డి అన్నారు. మనోహరాబాద్ మండలం కూచారం, కాళ్లకల్ గ్రామాల్లో శనివారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి, లక్ష మెజార్టీతో సీఎం కేసీఆర్‌ను గెలిపించుకొని మన సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో మండ లాధ్యక్షుడు పురం మహేశ్ ముదిరాజ్, ఎంపీపీ పురం నవనీతారవి ముదిరాజ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు దాసరి నరేశ్ ముదిరాజ్,నాయకులు లక్ష్మీనర్సింహ, రమేశ్‌గౌడ్, మంగ్యానాయక్, ఉదయ్ రంజన్‌గౌడ్, విఠల్, వీరేశ్, మహేశ్, రమేశ్, శ్రీను, సాయి, నందు, యాదగిరి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కూచారంలో ప్రచారం చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలతాశేఖర్‌గౌడ్, నేతలు





తూప్రాన్‌లోని 12వ వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్ గౌడ్, బీఆర్ఎస్ నేతలు

## తూప్రాన్‌లో ఇంటింటా ప్రచారం

తూప్రాన్, నవంబర్ 18 : తూప్రాన్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. సీఎం కేసీఆర్‌కు మద్దతుగా మున్సిపాలిటీలోని 16 వార్డులను బూత్‌ల వారీగా విభజించి ఉదయం, సాయంత్రం వేళల్లో ఎన్నికల ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి సీఎం కేసీఆర్‌కు తూప్రాన్ నుంచి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## చేగుంటలో ..

చేగుంట, నవంబర్18 : బీఆర్ఎస్ అభ్యర్థి కొత్తప్రభాకర్ రెడ్డికి మద్దతుగా చేగుంట మండల పరిధిలోని రాంపూర్‌లో స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నాగులు, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, మండల నాయకులు బిక్కి సాయి కుమార్, కాశబోయిన సుదర్శనం, బిక్కి స్వామి, రఘుపతి, వై రవి, చంద్రం, సీహెచ్. రాములు తదితరులు ఉన్నారు.



రాంపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

# బీఆర్ఎస్‌లో చేరికలు



కొత్తప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన రుక్మాపూర్ గ్రామానికి చెందిన యువకులు

చేగుంట, నవంబర్18 : చేగుంట, నార్సింగి మండలాల్లో రోజు రోజుకూ బీఆర్ఎస్‌కు ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్నారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌తో సాధ్యమని, ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామ సర్పంచ్ బిక్కి స్వప్న అంజిరెడ్డి, ఎంపీటీసీ గాండ్ల లతనందం, రెడ్డిపల్లి సొసైటీ చైర్మన్ మ్యాకల పరమేశ్ ఆధ్వర్యంలో శనివారం పలువురు యువకులు ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వార్డు సభ్యులు రాములు, బూత్ అధ్యక్షుడు మాచిన్‌పల్లి గణేశ్, మైలారం రామచంద్రం, రమేశ్ తదితరులు ఉన్నారు. భీంరావ్‌పల్లికి చెందిన విఘ్నేశ్వర యూత్ సభ్యులు కొత్తప్రభాకర్‌రెడ్డికి తనయుడు పృథ్వీకృష్ణారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.



కొత్తప్రభాకర్‌రెడ్డికి తనయుడు పృథ్వీకృష్ణారెడ్డి సమక్షంలో చేరిన బీంరావ్‌పల్లికి చెందిన విఘ్నేశ్వర యూత్ సభ్యులు